



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 156 | బుధవారం 16 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 156 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 WEDNESDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00



### ఏపీ ఇంఛార్జ్ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్..

## ఇందులో నిజమెంత..?



అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంఛార్జ్ "ముఖ్యమంత్రి"గా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్త జోరుగా షికారు చేస్తోంది. నాలుగు రోజులు పాటు ఇంచార్జ్ "ముఖ్యమంత్రి"గా బాధ్యతలు చేపట్టనున్నారనేది దీని సారాంశం. సీఎం చంద్రబాబు సింగపూర్ టూర్ నేపథ్యంలో పవన్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు ఈ వార్త వైరల్ అవుతోంది.వాస్తవానికి ఇంఛార్జ్ ముఖ్యమంత్రి అనే ప్రొవిజన్ రాజ్యాంగంలో లేదు. ఒక వేళ ప్రస్తుత ముఖ్యమంత్రి కొన్ని అనారోగ్య కారణాలతో లేదా అచేతనమైన పరిస్థితుల్లో ఉంటే తప్ప ఇంఛార్జ్ ముఖ్యమంత్రి అనే స్థానం గురించి చర్చ ఉండదు. అది కూడా కేబినెట్‌లోని అత్యంత సీనియర్ మంత్రి గవర్నర్ ఆమోదంతో ఈ బాధ్యతలు చేపడతారు. కానీ ప్రస్తుతం ఏపీలో ప్రచారంలో ఉన్న ఇంఛార్జ్ ముఖ్యమంత్రి అనేది అవాస్తవం. అయితే పవన్ కళ్యాణ్ ఇంఛార్జ్ ముఖ్యమంత్రి అంటే కొన్ని టీడీపీ ఎక్స్ (ట్విటర్) హ్యాండిల్స్‌లోనే రావడం కొంత కన్ఫ్యూజన్‌కు గురిచేస్తోంది. అంతేకాదు జనసేన సోషల్ హ్యాండిల్స్ కూడా పవన్‌ను ప్రమోట్ చేసేందుకు ఇదే మంచి అవకాశం అన్నట్లుగా సర్క్యులేట్ చేస్తుండటం విస్మయానికి గురిచేస్తోంది. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరగా పాలన దాదాపుగా నిలిచిపోయింది. ఈ సమయంలో తనకు నమ్మిన బంటుగా ఉన్న పనీర్ సెల్వంను ఇంఛార్జ్ ముఖ్యమంత్రిగా నియమించడం జరిగింది. కానీ అధికారికంగా ముఖ్యమంత్రి హోదా మాత్రం జయలలిత వద్దే ఉన్నింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 26 నుంచి 30 వరకు నాలుగు రోజులు పాటు సింగపూర్ లో పర్యటించబోతున్నారు. ఈ నేపథ్యంలో ఇంఛార్జ్ సీఎంగా పవన్ కు బాధ్యతలు అప్పగించారన్న వార్త అవాస్తవం. చంద్రబాబు సింగపూర్ పర్యటన అధికారికమే. ఆయన వెంట పలువురు మంత్రులు నారాలోకేష్, టీజీ భరత్ కూడా వెళుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, రాజధాని అంశాలపై అక్కడ చర్చించే అవకాశం ఉంది.

## పీవీ నరసింహారావు చర్యలతోనే ఐటీ విప్లవం: సీఎం చంద్రబాబు



దిల్లీ: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు.17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు."దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ సరైన విధానాలు అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు తీసుకున్న చర్యలతోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు" అని చంద్రబాబు కొనియాడారు.

## ఏపీలో మరో సర్వే..!

### డేంజర్ జోన్ లో వీరే..! జిల్లాల వారీగా ఇలా..!




అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పలు సర్వే సంస్థలు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వంతో పాటు వ్యక్తిగతంగా ఎమ్మెల్యేల పనితీరు, పథకాల ప్రభావం ఇలా పలు అంశాలపై వారు చేసిన సర్వే ఫలితాలను వెల్లడిస్తున్నారు. ఇప్పటికే పలు సర్వేలు వెలువడగా.. ఇదే క్రమంలో తాజాగా హైదరాబాద్ ఐఐటీయన్లు మరో సర్వే ఫలితాలను విడుదల చేశారు.ఈ సర్వేలో భాగంగా రాష్ట్రంలోని 172 నియోజకవర్గాల్లో ఒక్కో సీటులో 425 మంది చొప్పున అభిప్రాయం సేకరించారు. అలాగే సర్వేలో పాల్గొన్న వారిలో ఉమ్మడి జిల్లాల వారీగా పూర్తి వ్యతిరేకత లేదా కేవలం అసంతృప్తి అనే కోణంలో అభిప్రాయాలు సేకరించారు. అలా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో 10 సీట్లలో టీడీపీ 2 సీట్లలో జనసేన, బీజేపీ ఒక్కో సీటులో ప్రజా వ్యతిరేకత ఎదుర్కుంటున్నాయి. అలాగే టీడీపీ 3 సీట్లలో అసంతృప్తి ఎదుర్కొంటోంది. విజయనగరంలో టీడీపీ గెలిచిన 8 సీట్లలో 4 సీట్లలో ప్రజావ్యతిరేకత, ఒక సీటులో అసంతృప్తి కనిపిస్తోంది. జనసేన గెలిచిన ఒక్క సీటులోనూ వ్యతిరేకత ఎదుర్కొంటోంది.విశాఖలో టీడీపీ గెలిచిన 8 సీట్లలో ఒక సీటులో వ్యతిరేకత, మరో రెండు సీట్లలో అసంతృప్తి ఎదుర్కొంటోంది. జనసేన 4 సీట్లలో రెండింటిలో వ్యతిరేకత, మరో సీటులో అసంతృప్తి ఎదుర్కొంటోంది. తూర్పుగోదావరిలో టీడీపీ గెల్చిన 13 సీట్లలో 4 సీట్లలో వ్యతిరేకత, రెండు సీట్లలో అసంతృప్తి ఎదుర్కొంటోంది. జనసేన గెల్చిన 5 సీట్లలో నాలుగు సీట్లలో వ్యతిరేకత ఎదుర్కొంటోంది. బీజేపీ గెల్చిన ఒక్క సీటులో అసంతృప్తి ఎదుర్కొంటోంది. పశ్చిమ గోదావరిలో టీడీపీ గెల్చిన 9 సీట్లలో మూడింట్లో వ్యతిరేకత, జనసేన గెల్చిన 6 సీట్లలో మూడింట్లో వ్యతిరేకత, మరో రెండింట్లో అసంతృప్తి ఎదుర్కొంటోంది.కృష్ణాలో టీడీపీ గెల్చిన 13 సీట్లలో ఏడింట వ్యతిరేకత, మరో రెండు చోట్ల అసంతృప్తి కనిపిస్తోంది. గుంటూరులో టీడీపీ గెల్చిన 16 సీట్లలో ఆరింట వ్యతిరేకత, మరో రెండింట్లో వ్యతిరేకత ఉంది. జనసేన గెల్చిన ఒక్క సీటులో వ్యతిరేకత ఉంది. ప్రకాశంలో టీడీపీ గెల్చిన 10 సీట్లలో నాలుగింటి వ్యతిరేకత, రెండింట అసంతృప్తి ఉంది. నెల్లూరులో టీడీపీ గెల్చిన 10 సీట్లలో నాలుగింటి వ్యతిరేకత, మరో రెండు సీట్లతో అసంతృప్తి ఉంది. కడపలో టీడీపీ గెల్చిన ఐదులో మూడు సీట్లలో వ్యతిరేకత, మరో సీటులో అసంతృప్తి కనిపిస్తోంది. అలాగే జనసేన, బీజేపీ గెలిచిన తలో సీటులో వ్యతిరేకత ఎదుర్కుంటున్నాయి.కర్నూల్లో టీడీపీ గెల్చిన 11 సీట్లలో ఐదు సీట్లలో వ్యతిరేకత, రెండు సీట్లలో అసంతృప్తి కనిపిస్తోంది. బీజేపీ గెలిచిన ఒక్క సీట్లో వ్యతిరేకత కనిపిస్తోంది. అనంతపురంలో టీడీపీ గెల్చిన 13 సీట్లలో ఆరు సీట్లలో వ్యతిరేకత, మరో సీటులో అసంతృప్తి కనిపిస్తోంది. బీజేపీ గెలిచిన ఒక్క సీటులోనూ వ్యతిరేకత ఉంది. చివరిగా చిత్తూరులో టీడీపీ గెల్చిన 11 సీట్లలో ఐదు సీట్లలో వ్యతిరేకత, మరో రెండు సీట్లలో అసంతృప్తి ఉంది. జనసేన గెల్చిన ఒక్క సీటులోనూ వ్యతిరేకత కనిపిస్తోంది. ఇలా రాష్ట్రంలో మొత్తం 72 సీట్లలో కూటమి పార్టీలు వ్యతిరేకత, మరో 26 సీట్లలో అసంతృప్తి ఎదుర్కుంటున్నాయి.రెడ్ జోన్లో టీడీపీకి చెందిన 54 మంది, జనసేనకు చెందిన 14 మంది, బీజేపీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలున్నారు. అలాగే ఆరెంజ్ జోన్లో టీడీపీకి చెందిన 22 మంది, జనసేనకు చెందిన ముగ్గురు, బీజేపీకి చెందిన ఒక ఎమ్మెల్యే ఉన్నారు. గ్రీన్ జోన్లో మాత్రం టీడీపీ నుంచి 59 మంది, జనసేనకు చెందిన నలుగురు, బీజేపీకి చెందిన ముగ్గురు ఉన్నారు. అలాగే వ్యతిరేకత ఎదుర్కొంటున్న మంత్రుల్లో నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, ఫరూక్, పార్ధసారధి, గుమ్మిడి సంధ్యారాణి, టీజీ భరత్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ ఉన్నారు. అసంతృప్తి ఎదుర్కొంటున్న వారిలో అనిత, దుర్గేష్, సవిత ఉన్నారు.

## తిరుమలలో శాస్త్రోక్తంగా..: ఏడాదిలో నాలుగుసార్లే

అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సోమవారం నాడు 74,149 మంది భక్తులు శ్రీవారి దర్శించుకున్నారు. వారిలో 29,066 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్కరోజే హుండీ ద్వారా 4.72 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 24 నుంచి 26 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు చేపట్టిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ కుమార్, శాంతా రామ్, సదా శివరావు, జంగా కృష్ణమూర్తి, జానకి దేవి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పాల్గొన్నారు.టీటీడీ కార్యనిర్వహణాధికారి జె శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో



మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఇతర అధికారులు కోయిల్ అళ్వార్ తిరుమంజనం సేవలో పాల్గొన్నారు. సంవత్సరంలో నాలుగుసార్లు- ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందిఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచారు.శుద్ధి అనంతరం నామపుకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీవారి అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. రేపటి నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం ఘనంగా జరగనుంది. ఈ కారణంగా జూలై 16న కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## ఆమెది ఆత్మహత్య కాదు..

### భాజపా వ్యవస్థ చేసిన హత్య: రాహుల్



న్యూఢిల్లీ : లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటిం చుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు.బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీ జీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు.బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## సీఈసీకి 7 సూచనలు చేసిన తెలుగుదేశం పార్టీ బృందం



దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది.దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు.




# దొంగతనాలకు పాల్పడే 7గురు సభ్యుల దొంగల ముఠాను అరెస్ట్ చేసిన బాపట్ల జిల్లా పోలీసులు

- 16 బుల్లెట్ ద్విచక్ర వాహనాలు ఒక స్కూటి స్వాధీనం
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 15: ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడే ముఠాను అరెస్ట్ చేసి భారీ సంఖ్యలో వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్ తెలిపారు. మంగళవారం స్థానిక అద్దంకి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎమ్.డి.మోయిన్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో అద్దంకి పోలీసులు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే పల్ల సాయిరాం, తండ్రి పల్లా వీరాంజనేయులు, వయస్సు 21 సంవత్సరాలు, అద్దంకి కి చెందిన పల్ల



సాయిరాం(21) తండ్రి పల్లా వీరాంజనేయులు, పల్నాడు జిల్లా రెంట చింతల కు చెందిన నార్లగడ్డ గోవిందరాజు (21) తండ్రి వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా కావలి మండలం, చౌదరిపాలెం గ్రామము కి చెందిన కోడెల పవన్ కుమార్ (21) తండ్రి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, యెడ్లూరిపాడు గ్రామమునకు చెందిన దీవి వేణుగోపాల్ (21) తండ్రి వెంకటేశ్వర్లు, దర్శి మండల0 ఈస్ట్ వీరాయపాలెం గ్రామమునకు చెందిన రాయపూడి వసంత్ కుమార్ (22) తండ్రి చంద్రరావు, ఎన్.టి. ఆర్ కృష్ణ జిల్లా కంచికచర్ల మండల0 కొత్త పెండ్యాల గ్రామమునకు చెందిన జీనేపల్లి నరేంద్ర వర్మ (21) తండ్రి జ్వాల నరసింహరావు, ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామమునకు చెందిన అక్కల వెంకట సాయి రెడ్డి (21) తండ్రి రామదాసు రెడ్డి వీరంతా ఒంగోలు లో క్యుఐఎస్ కాలేజీ లో బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువుతూ ఒంగోలు లోని %ఎక్రూ% రోడ్ లో, హిందూ శ్మశాన వాటిక దగ్గర్లో రూమ్ తీసుకొని వుంటూ కాలేజీకి వెళ్ళి వస్తూ చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో, 2025 ఫిబ్రవరి నెల లో ముద్దాయిలు అందరూ మాట్లాడుకుంటూ డబ్బులు బాగా ఇబ్బంది గా ఉంది, సులువగా డబ్బులు సంపాదించే ఏదైనా మార్గం చెప్పమని



రెండవ ముద్దాయి గోవింద రాజుని సలహా అడగ్గా, అతడు యుట్యూబ్ లో వెతికి బుల్లెట్ బండ్లు దొంగతనము చేసే విదానము చూసి, అందరికీ చూపించగా, ఆ విధానంలో హాండిల్ లాక్ ఓపెన్ చేసి బుల్లెట్ బండ్లు దొంగతనము చేసినారని, కొన్ని బుల్లెట్ బండ్లను వాడుకుంటూ మిగిలిన బుల్లెట్ బండ్లను అమ్ముకుందామని బ్రహ్మానంద కాలనీ లోని పాడుబడిన బిల్డింగ్ దగ్గర చిల్ల చెట్లలో దాచిపెట్టి నారని, దొంగల ముఠాను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముఠాను చాకచక్యంగా అరెస్ట్



చేసి ముద్దాయిల వద్ద నుండి 25 లక్షల 20 వేల విలువగల 16 బుల్లెట్ ద్విచక్ర వాహనాలను, 1 స్కూటి ని స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును చేది0చడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చీరాల డిఎస్పీ, అద్దంకి సీఐ లను, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలి: ఏపీ ఎన్నికల కమీషన్



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 15: స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని



రాష్ట్రాల ఎన్నికల కమీషనర్స్ చైర్మన్, రాష్ట్ర ఎన్నికల కమీషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ గుప్తా తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సమావేశం జరిగింది. ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికల నిర్వహణ ఉండాలని మధుకర్ గుప్తా చెప్పారు. పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ అమలు పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలను ముందస్తుగా గుర్తించాలన్నారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరి సెల్ ఫోన్ లో వారు స్వయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అధునాతనమైన సాంకేతికతను అమలులోకి తెస్తే చాలా బాగుంటుందని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, రాజకీయ ఒత్తిడి లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి సమర్థంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై సూక్ష్మ పరిశీలన ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఏపీ ఎన్నికల కమిషన్ నీలం సాహ్ని తెలిపారు. బాపట్ల జిల్లాలో 459 గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. 426 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, మిగిలినవి కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచి పోయాయన్నారు. 4,306 వార్డులు ఉండగా, గత ఎన్నికల్లో గెలుపొందిన వారి అధికారాలు 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నాటితో ముగుస్తాయన్నారు. జిల్లా పరిషత్ స్థానాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోనే ఉన్నాయన్నారు. గుంటూరు పరిధిలో 862 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 57 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా పరిషత్ పరిధిలో 792 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 57 జడ్పిటిసి స్థానాలున్నాయన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియకు




ప్రణాళికలు రూపొందించాలని ఆమె సూచించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేశామని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. జిల్లాలో 12,60,997 ఓటర్లు ఉండగా, అందులో 6,44,171 మంది మహిళా ఓటర్లు, 6,16,826 మంది పురుష ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, గుంటూరు జెడ్పి సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో "శక్తి యాప్"ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి:ఎస్.ఐ అనిత




రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూలై 15: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల హెడ్‌క్వార్టర్ శక్తి బృందం ఎస్.ఐ అనిత మంగళవారం బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెంలోని ఉమ్మారెడ్డి వెంకాయమ్మ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనిత మాట్లాడుతూ మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని %బూూ% బటన్‌ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. అలాగే, శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటల పాటు మహిళలు, బాలికలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చని వివరించారు. పిల్లల భద్రతకు సంబంధించి గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్ అంశాన్ని వివరించారు. ఎవరి ప్రవర్తన వల్లనైనా అసౌకర్యంకు గురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించి, చట్టపరంగా అటువంటి వివాహాలు నేరమని తెలిపారు. అంతేగాక, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు/పిల్లలపై వేధింపులు, లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే 100, 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్‌క్వార్టర్ శక్తి బృందం సభ్యులు,



పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్చూరును దేశంలో నెంబర్ వన్ గా పర్చూరును నిలుపుతా: ఏలూరి



- 25 వేల నివాసాలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు : సీఎం చంద్రబాబు నిర్ణయంతో రైతు కుటుంబాల్లో సంతోషం
- గోనసపూడి గ్రామంతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం: రైతులను ఆదుకునేందుకే కొనుగోలు కేంద్రాలు
- బర్లీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి : రూ.30 లక్షలు వ్యయంతో నిర్మించిన గోకులాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- సిసి రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం(పర్చూరు) జూలై 15: పర్చూరు నియోజకవర్గంలో 25వేల నివాసాలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి దేశంలోని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం గోనసపూడి గ్రామంలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కష్టాల్లో ఉన్న రైతన్న ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగాబర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతులకు అండగా నిలిచిందన్నారు. పొగాకు బోర్డు పరిధిలో లేని నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చెయ్యడం చరిత్ర లోనే కీలక నిర్ణయం అన్నారు.పొగాకు పంట కొనుగోలులో భాగంగా రైతులకు మేలు జరిగేలా అవసరమైన చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు గారికి, మంత్రి అచ్చెన్నకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రైతులెవరు అధైర్య పడవద్దని ప్రతి రైతు చివరాకు పంట ను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. అనిసోలార్ విద్యుత్ ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం విశేష కృషిచేస్తుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ కు ప్రభుత్వం 78 వేలు సబ్సిడీ ఇస్తుందన్నారు.

పర్చూరు నియోజకవర్గంలో 90 వేల ఇళ్లకు గాను, 25 వేలకు పైగా ఇళ్ల మీద సోలార్ లు పెట్టుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో నెంబర్ వన్ గా పర్చూరు తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు

**గోనసపూడితో ప్రత్యేక అనుబంధం...**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడ లేని విధంగా గోనసపూడి పంచాయతీని తెలుగుదేశం పార్టీకి ఏకగ్రీవంగా చేశారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. తొలిత సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటి ంటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు వివరించారు. తొలుత రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన 8 గోకులాల షెడ్స్ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు.

గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న విక్రమ్ నారాయణ ను



ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు., గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేగానా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విక్రమ్ నారాయణ గ్రామం పట్ల ప్రేమ కలిగిన వ్యక్తి, అన్నామృతం ద్వారా పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతూ, వృద్ధులకు ఉచితంగా మెడిసిన్స్ ఇవ్వడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం చెప్పుకోదగ్గ మంచి విషయం అన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో మొదటి 100 ఇళ్లకు కంపెనీలతో మాట్లాడి కొంత రాయితీ ఇస్తున్నారని దానికి తోడు వినియోగదారుడు కట్టుకునే అమౌంట్ లో 50% విక్రమ్ నారాయణ భరించే విధంగా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లను పరిశీలించారు. పేదల నివాసాలకు సిద్ధంగా ఉన్న స్థలాలను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. తొలుత ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, ఆజాద్, హనుమంతరావు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, బత్తుల శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ఎస్.సీల ఉపాధి అవకాశాలు మెరుగుదలకు అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి ఋణాలను సద్వినియోగం చేసుకుని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కావాలి..

ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారికి ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్లను అమలు చేసి పేదల ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ మెంబరు( న్యూఢిల్లీ) వడ్డేపల్లి రామచంద్రర్.




భీమవరం, జులై 15:షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ మెంబరు( న్యూఢిల్లీ) వడ్డేపల్లి రామచంద్రర్, షెడ్యూల్డ్. కులాల జాతీయ కమిషన్ డైరెక్టర్ (హైదరాబాద్) సునీల్ కుమార్ బాబు సంయుక్తంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లాలో వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి అమలు చేస్తున్న సబ్సిడీ బ్యాంకు ఋణాలు, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై గృహ నిర్మా ణం, పరిశ్రమలు విద్య, వైద్య ఆరోగ్యం, రోడ్లు భవనాలు, పోలీస్, సాంఘిక సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖల వారీగా సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రర్ మాట్లాడుతూ ఎస్ సీ, ఎస్టీ, బీసీ, వర్గాల వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్స్ అనుగుణంగా నిబంధనల మేరకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద, బలహీన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. ప్రతి అధికారి పథకం లక్ష్యాలను అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని, చట్టానికి లోబడి విధులు నిర్వహించాలన్నారు. విధుల నిర్వహణలో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధతతో అధికార యంత్రాంగం పనిచేసి పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కమిషన్ తగు చర్యలు తీసుకోవడానికి వెనుకాడదన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు మంచి పోషకాహారం అందించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల, బాలింతల ఆరోగ్యం పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్సీ కులాలకు చెందిన వారి భూములను అన్యాక్రాంతం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు. యువత పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టేలా ప్రోత్సహించాలన్నారు. స్టాండ్ అప్ ఇండియా పథకాన్ని నిబంధల మేరకు అమలు చేయాలి. రూ.5 నుండి రూ.10 కోట్ల వరకు పూచీకత్తులు లేని సబ్సిడీ రుణాలను అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్పి వి.భీమారావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఆర్డీవోలు దాసి రాజు, ఖతీబ్ కౌసర్ భానో, కె.రాహుల్ కుమార్ రెడ్డి, డిఎస్పిలు జయ సూర్య, విశ్వనాథ్, డా.శ్రీ వేద, ట్రైనీ డిఎస్పి కె.మానస, డిపిఓ ఎన్. రామ్నాథనాథ్ రెడ్డి, డ్వామా పిడి కేసిహెచ్ అప్పారావు, హౌసింగ్ పిడి జి.పిచ్చయ్య, ఎల్.డి.ఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగాచారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీ కృష్ణ, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, డి ఎం ఎం హెచ్ వో జి గీతా బాయి, డీఈవో ఈ. నారాయణ, ఐసిడిఎస్ పిడి డి.లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కెనరా బ్యాంకు, కోపరేటివ్, యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంక్ ల ప్రతినిధులు, పాల్గొన్నారు.


# వాన.. వాన.. లేదప్పా?..ఈ నెలలో ఇప్పటివరకు 30 శాతం లోటు వర్షపాతం

అనేక ప్రాంతాల్లో నీరు లేక ఎండిపోయిన పంటలు....వర్షాకాలంలో మండుతున్న ఎండలు

రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రత...

నైరుతి రుతుపవనాల మందగమనం..గాలులు బలహీనంగా వీస్తుండడంతో పెరిగిన ఎండలు

మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం...అల్పపీడనం ఏర్పడితేనే రుతుపవనాల్లో కదలిక



అమరావతి: ఆకాశమంతా మబ్బులు.. నేలంతా చిత్తడి.. రోజంతా ముసురు.. కాదంటే జోరు వాన కురవాల్సిన జూలై నెలలో ఎండలు మండిపోతున్నాయి. అసలు ఇది వానాకాలమా..? లేక ఎండాకాలమా? అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోకి ఎప్పుడో వచ్చిన రుతు పవనాలు ఎటుపోయాయి అనే సందేహం కలుగుతోంది. ఆ స్థాయిలో ఎండలు ప్రజలను భయపెడుతున్నాయి. విస్తృతంగా వర్షాలు కురవాల్సిన సమయంలో ఉక్కపోతతో అల్లాడుతున్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నెల్లూరు జిల్లా కావలి, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఎండ 40 డిగ్రీలు దాటింది. పల్నాడు జిల్లా జంగ మహేశ్వరపురంలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నర్సాపురంలో 39.4, కావలి: 39.1, నెల్లూరు: 39, విజయవాడ: 38.5, తిరుపతిలో 36 డిగ్రీలుంది. ఇంకా అనేక ప్రాంతాల్లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు బయట తిరగడానికి ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు కూడా ఉక్కపోత ఉంటోందని వాపోతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు 28 కంటే ఎక్కువగా ఉంటున్నాయి.. ఇది సాధారణం కంటే 2, 3 డిగ్రీలు ఎక్కువ కావడం గమనార్హం.

**ఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం**

నిజానికి ఈ సంవత్సరం వర్షాకాలం ముందుగానే ప్రారంభమైంది. వేసవిలోనే వానలు కురిశాయి. కానీ, ఇప్పుడు వర్షాలే లేవు. జూన్ నెలలో సగటున 9.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా 7.0 సెం.మీ. మాత్రమే పడింది. ఈ నెలలో ఇప్పటిదాక 30 శాతం లోటు వర్షపాతం ఉంది. దీంతో వాతావరణం వేడెక్కి ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు వ్యవసాయ పరిస్థితులు నిరాశజనకంగా మారాయి. వర్షాలు లేక అనేక ప్రాంతాల్లో రైతులు భయపడుతున్నారు. ఇప్పటికే వేసిన పంటలు నీరు లేక ఎండిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరించినా వాటి కదలికలు బలహీనంగా ఉండ డం, తేమ గాలులు లేకపోవడంతో ఎండ తీవ్రత పెరిగినట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. నైరుతి గాలులు బలంగా లేకపోవడం, బంగాళాఖాతంలో ఆవర్తనాలు, అల్పపీడనం ఏర్పడకపోవడంతో వాటికి అనుకూల పరిస్థితి లేకుండాపోయింది. ఈ నెల మూడో వారం నుంచి కొద్దిగా మార్పు వచ్చే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. 17వ తేదీ వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని చెబుతోం ది. తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో నైరుతి రుతుప వనాలు బలపడి వర్షాలు కురుస్తాయని భావిస్తోంది.

# జగన్ మళ్ళీ సీఎం కావాలంటూ వైసిపి మహిళా నేతల ఆధ్వర్యంలో అమ్మవారికి సారె



కాకినాడ జులై 15: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగనే సీఎం కావాలని వైసిపి మహిళ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ అమ్మవారికి సారె అందించి పూజలు నిర్వహించినట్లు వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే పేద ప్రజలు ఒక ఏడాది వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలన్నింటినీ కోల్పోయారని రాష్ట్రాన్ని రాష్ట్ర ఖజానాను తాకట్టుపెట్టి అప్పుల ఆంధ్రగా మార్చేసారని పాలన చేతకాక ప్రతిపక్ష నేతలపై ప్రత్యక్ష దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దానికి ఉదాహరణగా ఇటీవల కృష్ణాజిల్లాలో జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక పై జరిగిన దాడి నిదర్శనం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలో ఉన్న మహిళలే మహిళలుగా కనిపిస్తున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ప్రభుత్వం పని చేస్తుందని మిగతా పార్టీల్లో ఉన్న మహిళలను నివేదించేందుకు ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగిస్తుందని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో పేదలకు మహిళలకు యువతకు బాల బాలికలకు రక్షణ కరువైందని ఈ కీచక పాలన పోవాలంటే మళ్లీ జగనన్న అధికారంలోనికి రావాలని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించి పెత్తందారులకు పట్టం కట్టే ప్రభుత్వమని అన్నారు.అందుకే పేదలకు మహిళలకు రక్షణ కల్పించాలని విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి రాష్ట్రంలోని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కళ్యాణి వివిధ జిల్లాల నుండి వచ్చిన మహిళ ప్రజా ప్రతినిధులు మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తల్లికి గుర్తుగా మొక్కను నాటాలి




కాకినాడ జులై 15: మిషన్ యువజన సేవ సంఘం,మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాకినాడ లోని ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన మై భారత్ శాఖ సహకారంతో (తల్లికి గుర్తుగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడం) అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పర్యావర్యం అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, వారికి సర్టిఫికెట్స్, బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి మానికి రెడ్డి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని,నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మై భారత్ సభ్యులు అయిన సూరపురెడ్డి సత్య సూర్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని పెంచాలని భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉషారాణి,ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ కళశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో సీఎస్ఆర్ నిధులు రూ.78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు,

## ఆధునికరించిన పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ..




కాకినాడ జులై 15: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే చర్యల్లో భాగంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే లక్ష్యంతో కాకినాడలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు ఓఎన్జిసీ, యూనివర్సిటీ ఆఫ్ బయో ఫ్యూయల్స్ ప్రై.లి, జెమిని ఈడిబల్ ఆయల్ పరిశ్రమలకు సంబంధించి సీఎస్ఆర్ నిధులు రూ 78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు, ఆధునికరించిన పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత జీజీహెచ్ ట్రామాకేర్ బ్లాక్ లో న్యూరాలజీ, పలమనాలజీ, అనస్తీస్య, కార్డియాక్ విభాగాలకు సంబంధించిన యంత్ర పరికరాలను, న్యూరో ఓపీ షెడ్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కె.పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులు రిర్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆర్థోపెడిక్ ఓపి బ్లాక్ వద్ద ప్రవెంటివ్ ఆంకాలజీ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం ఆధునికరించిన బ్లడ్ శాంపిల్ కలెక్షన్ ఓపీ షెడ్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఏపీఎండీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ. విష్ణువర్ధన్, డా. శ్రీనివాసన్, ఓఎన్జీసీ జీఎంహెచ్ఆర్ కె. సునీల్ కుమార్, సీపీవో పీ త్రినాథ్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కాకినాడజులై 15: అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 8, 43 డివిజన్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సంవత్సర కాలంగా అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ దూసుకు వెళుతుందని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాలు అన్నిటిని భర్తీ చేసుకుంటూ, ఆర్థిక లోటుపాట్లను సరి చేసుకుంటూ, ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికతో వెళుతున్నామని, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళుతున్నామని ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, చెప్పినవన్నీ అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర పావని తిరుమల కుమార్, బచ్చు శేఖర్, సీకోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, నీలకాయల సన్నీ కిరణ్, సాదే సత్తిబాబు, చొక్కా బాబురావు, నరం శ్రీనివాసరావు, లిఖితపూడి శ్రీధర్ బాబు, తాళ్లూరి కామేష్, సీలం శ్రీనివాస్, పప్పు సూర్యనారాయణ, నక్కా మణికంఠ, బడే శ్రీను, నీల కాయల శివకుమార్, నమ్మి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్.. సీరియస్ వార్నింగ్ వచ్చేసింది, ఎందుకంటే!




అమరావతి : ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.'ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు.గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

# ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ బదిలీ..

## ఆయన సోదరుడు ఏపీలోని ఆ జిల్లాకు కలెక్టర్




అమరావతి : జస్టిస్ బట్టు దేవానంద్ తిరిగి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ఆమోదంతో మద్రాస్ హైకోర్టు నుండి ఆయన తిరిగి వస్తున్నారు. త్వరలో ప్రధాన న్యాయమూర్తి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆయన 2028 వరకు పదవిలో ఉంటారు. జస్టిస్ దేవానంద్ గతంలోనూ ఇక్కడ పనిచేసి, ఆ తర్వాత బదిలీ అయ్యారు. మళ్ళీ సొంత గూటికి చేరడంతో న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆయన రాకతో హైకోర్టు మరింత బలోపేతం కానుంది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు జస్టిస్ బట్టు దేవానంద్ తిరిగి బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలియజేయడంతో ఆయన మద్రాస్ హైకోర్టు నుంచి మళ్లీ ఏపీ హైకోర్టుకు వస్తున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ త్వరలో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. జస్టిస్ దేవానంద్ 2028 ఏప్రిల్ 13 వరకు ఈ పదవిలో కొనసాగుతారు.వాస్తవానికి ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి అనుమతి ఉంది.. జస్టిస్ బట్టు దేవానంద్ రాకతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ప్రస్తుతం జస్టిస్ బట్టు దేవానంద్ హైకోర్టులో 4వ స్థానంలో ఉంటారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఏడాది మే 26న సమావేశమైంది. ఈ మేరకు జస్టిస్ బట్టు దేవానంద్‌ను మద్రాస్ హైకోర్టు నుంచి తిరిగి ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని.. సిఫార్సు చేసింది.. దీనికి కేంద్రం ఆమోదం తెలిపింది.జస్టిస్ బట్టు దేవానంద్ కృష్ణా జిల్లా గుడివాడలో 1966 ఏప్రిల్ 14న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు బట్టు వెంకటరత్నం, మనోరంజితం ప్రభుత్వ ఉపాధ్యాయులు. దేవానంద్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1989 జులై 6న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని విశాఖపట్నం జిల్లా కోర్టులో ప్రాక్టీసు చేసిన అనంతరం హైకోర్టుకు మార్చారు. 1996 నుంచి 2000 వరకు ఏపీ హైకోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా.. 2006లో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు.2014 జులై నుంచి 2019 మే వరకు ప్రభుత్వ న్యాయవాదిగా సేవలు అందించారు. 2020 జనవరి 13న జస్టిస్ దేవానంద్ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.. 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ దేవానంద్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు.. ఆయన సోదరుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రస్తుతం విజయనగరం జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు.

# 'తల్లికి వందనం డబ్బులు మా అమ్మకు కాదు నాన్నకు ఇవ్వండి.. ఈ అక్కాచెల్లెళ్ల కథ వింటే!




అమరావతి : తూర్పుగోదావరి జిల్లాలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు వింత కోరికతో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' డబ్బులు తమ తల్లికి కాకుండా తండ్రికి ఇవ్వాలని వారు కోరుతున్నారు. కారణం వారి తల్లిదండ్రులు విడిపోయి ఉండటమే. కాలు పనిచేయకపోయినా తమ తండ్రి తమను పోషిస్తున్నాడని, ఆ డబ్బులు ఆయనకు ఉపయోగపడతాయని వారు ఎంపీడీవోను వేడుకున్నారు. మరి ఈ విచిత్ర పరిస్థితికి అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం డబ్బులు విడుదల చేసింది.. ఒక్కో విద్యార్థికి రూ.13వేల చొప్పున తల్లుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసింది. అయితే తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాలకు వేస్తే.. ఈ ఇద్దరమ్మాయిలు మాత్రం తల్లికి వందనం డబ్బుల్ని తన తండ్రికి ఇవ్వాలని కోరుతున్నారు. తమ తండ్రికి ఆ డబ్బుల్ని ఇచ్చేలా చూడాలని ఎంపీడీవోను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆసక్తికరంగా మారింది.సీతానగరం బొబ్బిల్లంకకు చెందిన చిత్రపు సంధ్యన, సునైనాలు అక్కాచెల్లెళ్లు.. వారిద్దరు ఊరిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పది, తొమ్మిది తరగతులు చదువుతున్నారు. వీరిద్దరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు.. సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఒక ఫిర్యాదును అందజేశారు. తమకు ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం డబ్బులు రూ.26వేలను.. తమ తండ్రికి ఇవ్వాలని ఎంపీడీవోకు అర్జీ అందజేశారు. తమ తల్లికి కాకుండా తండ్రికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వమని ఎందుకునే అనుమానం రావొచ్చు. అందుకు కారణాలను కూడా అక్కాచెల్లెళ్లు చెప్పారు.తమ తండ్రి చిత్రపు అబ్బులు, అలాగే తల్లి కొన్ని కారణాలతో విడిపోయి ఉంటున్నారని అక్కాచెల్లెళ్లు చెబుతున్నారు. అప్పటి నుంచి తాము తండ్రి సంరక్షణలో ఉంటున్నామన్నారు. కాలు పనిచేయకపోయినా సరే తన తండ్రి ఉపాధి పనులు చేసుకుంటూ తమ ఇద్దర్నీ చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి, ఈ ప్రభుత్వంలో తల్లికి వందనం డబ్బులు తమ తల్లి ఖాతాలో పడుతున్నా యని గుర్తు చేశారు.. ఆ డబ్బులు తమ తల్లి తీసుకుంటున్నారు. తమకు స్కూల్లో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం, బుక్స్, యూనిఫామ్ వంటి సౌకర్యాలతో చదువుకోగలు గుతున్నామన్నారు అక్కాచెల్లెళ్లు సంధ్యన, సునైనా. తాము ప్రస్తుతం నివాసం ఉంటున్న పూరి పాకలో వర్షం వస్తే నీరు కారిపోయే స్థితిలో ఉంటూ చదువుతున్నామన్నారు. ఏపీ ప్రభుత్వం ఇచ్చిన తల్లికి వందనం డబ్బులు తమ తండ్రికి ఇస్తే తమ అవసరాలు తీర్చుకుంటామని చెప్పినా తమ తల్లి వినడం లేదన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి.. తల్లి పేరున ఉన్న బ్యాంక్ అకౌంట్ నిలిపివేయాలని కోరారు. తమను కంటికి రెప్పలా చూసుకుంటున్న తమ మంత్రి పేరున తల్లికి పథకం వర్తింపజేయాలని కోరారు. వీరిద్దరు ఎంపీడీవో కార్యాలయంలో మాత్రమే కాదు పీజీఆర్ఎస్, సీతానగరం పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఈ అంశంపై మరో వినతిపత్రం అందజేశారు. మరి ఈ అక్కాచెల్లెళ్ల సమస్యను ప్రభుత్వ అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. తల్లికి వందనం డబ్బుల్ని తల్లికి కాకుండా తండ్రి అకౌంట్‌లో వేయమని కోరవడం చర్చనీయాంశమైంది.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వేలం.. ఆ తెలుగు కుర్రాడికి అత్యధిక ధర, ఐపీఎల్‌లోనూ ఆ టీమ్‌కు సెలక్ట్.. ఎవరీ అవినాష్?




విశాఖపట్నం: విశాఖపట్నంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్–4 ఆటగాళ్ల వేలం అట్టహాసంగా జరిగింది. రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు పైలా అవినాష్‌ను అత్యధిక ధరకు కొనుగోలు చేసింది. సింహాద్రి వైజాగ్ లయన్స్ రిక్కీభుయ్‌ని దక్కించుకుంది. పలువురు ఆటగాళ్లు భారీ ధరలకు అమ్ముడుపోయారు. మంత్రి నారా లోకేష్ వేలం గురించి ట్వీట్లు చేశారు. గ్రామీణ క్రీడాకారులకు ఇది మంచి వేదిక అని ఆయన అన్నారు. ఈ వేలంలో ఏడు జట్లు పాల్గొన్నాయి.ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్–4 కోసం ఆటగాళ్ల వేలం విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. అత్యధికంగా రూ.11.05 లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు పైలా అవినాష్‌ను కొనుగోలు చేసింది. అవినాష్ ఐపీఎల్‌లో పంజాబ్ టీమ్‌కు కూడా సెలక్ట్ అయ్యాడు. సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు రిక్కీభుయ్‌ని రూ.10.26 లక్షలకు దక్కించుకుంది. రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు పి.గిరినాథ్‌రెడ్డిని రూ.10.05 లక్షలకు కొనుగోలు చేసింది. మరికొందరు ఆటగాళ్లను రూ.10 లక్షల చొప్పున వేర్వేరు జట్లు కొనుగోలు చేశారు. మిగిలిన ఆటగాళ్లను కూడా వివిధ జట్లు కొనుగోలు చేశాయి.జి.హనుమవిహారిని అమరావతి రాయల్స్, షేక్ రషీద్‌ను రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కె.నితీష్‌కుమార్‌రెడ్డిని భీమవరం బుల్స్, అశ్విన్ హెబ్బార్‌ను విజయవాడ సన్‌షైనర్స్ కొనుగోలు చేశాయి. వికెట్ కీపర్ కె ఎస్ భరత్‌ను కాకినాడ కింగ్స్ జట్టు దక్కించుకుంది. %ూూా% గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్‌కృష్ణ రంగారావు ఈ వేలం పాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వి.ఆర్. ప్రశాంత్, కౌన్సిలర్ దంతు విష్ణుతేజ్ కూడా హాజరయ్యారు. గ్రౌండ్ డెవలప్‌మెంట్ జీఎం ఎం.ఎస్.కుమార్, వివిధ జట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.మరోవైపు ఏపీ మంత్రి నారా లోకేష్ ఐపీఎల్ వేలం గురించి ఆసక్తికర ట్వీట్‌లు చేశారు. ఇద్దరు ప్లేయర్లు గురించి ప్రస్తావించారు. 'క్రీడాంధ్రప్రదేశ్ దిశగా మరో అడుగు పడింది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ – 4... గ్రామీణ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించే వేదికగా నిలిచింది. ఈరోజు విశాఖలో జరిగిన వేలంలో అమరావతి రాయల్స్ తరపున ఎంపికైన కోరుకొండ బుద్ధరాం దుర్గేష్ నాయుడుకు అభినందనలు. సింహాచలంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాయుడు కెరీర్ లో 4సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు సాధించి క్రికెట్ లో ప్రతిభ కనబర్చాడు. నాయుడు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అంటూ దుర్గేష్‌ను ప్రశంసించారు.'విశాఖలో జరిగిన ఏపీఎల్ సీజన్ – 4 వేలంలో మంగళగిరికి చెందిన కేపీ సాయి రాహుల్ కాకినాడ కింగ్స్ తరపున ఎంపిక కావడం ఆనందంగా ఉంది. ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయం. సాయి రాహుల్ క్రికెట్ కెరీర్ కు అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తాం. సాయి రాహుల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు. అలాగే మిగిలిన టీమ్‌లకు ఎంపికైన ప్లేయర్లకు కూడా మంత్రి నారా లోకేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ 4 వేలంలో ఏడు జట్లు బరిలోకి దిగాయి. అమరావతి రాయల్స్, విజయవాడ సన్‌షైనర్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, తుంగభద్ర వారియర్స్, కాకినాడ కింగ్స్‌లు ఉన్నాయి.

# ఏపీలో గ్యాస్ సిలిండర్లు వాడేవారికి ఈ రూల్ గురించి తెలుసా.. ఆ డబ్బులు ఇవ్వొద్దు, వివరాలివే



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్యాస్ వినియోగదారులకు ముఖ్య గమనిక. సిలిండర్ డెలివరీకి రశీదులోని డబ్బు మాత్రమే చెల్లించాలని, అదనపు ఛార్జీలు ఇవ్వవద్దని అధికారులు సూచిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయడానికి 1967, 1800 2333555 టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉన్నాయి. 5 కిలోమీటర్లలోపు ఉచిత డెలివరీ ఉంటుందని, ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గ్యాస్ వినియోగదారులకు ముఖ్యమైన గమనిక. గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇచ్చే సమయంలో రశీదుపై ఉండే డబ్బులు మాత్రమే ఇవ్వాలి.. సిలిండర్‌కు అదనంగా ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. గతంలో కూడా ఎన్నో సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. అయితే కొన్ని జిల్లాల్లో కొందరు డీలర్లు, గ్యాస్ సిలిండర్ తీసుకొచ్చి ఇచ్చే సిబ్బంది అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా సిలిండర్ డెలివరీ చేసినందుకు అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఒకవేళ ఎవరైనా ఇలా గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇచ్చే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తే జిల్లాలో పౌరసరఫరాలశాఖ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. అంతేకాదు పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో కాల్ సెంటర్ 1967కు, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలోని టోల్‌ఫ్రీ నంబర్ 1800 2333555కు ఫిర్యాదు చేయొచ్చు. వాస్తవానికి గ్యాస్ డీలర్ దగ్గర నుంచి ఐదు కిలోమీటర్లలోపు సిలిండర్ డెలివర్ చేసే సమయంలో ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. అదే 5 కిలోమీటర్ల నుంచి 15 కిలోమీటర్లు వరకు అయితే సిలిండర్‌కు రూ.20 చెల్లించాల్సి ఉంటుంది. అదే 15 కిలో మీటర్లు, ఆ పైన దూరం ఉంటే రూ.30 చెల్లించాల్సి ఉంటుంది.కొందరు 5 కిలోమీటర్ల కంటే తక్కువ దూరం ఉన్నా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్ని గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది 2 కిలో మీటర్ల దూరంలో ఉన్నా సరే సిలిండర్ డెలివరీ చేసి రూ.30 నుంచి రూ.50 వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని నగరాల్లో రూ.70 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అదనంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగితే సిలిండర్ మీరే వచ్చి తీసుకెళ్లాలని బుకాయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. దీంతో వారు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. 5 కి.మీ. మించితేనే డబ్బులు తీసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు ఉన్నా సరే కొన్ని గ్యాస్ ఏజెన్సీలు పట్టించుకోవడం లేదంటున్నారు.ఇలా ఒక్కో వినియోగదారుడు నుంచి రూ.30, రూ.50 చొప్పున వసూలు చేసి ఏకంగా రూ.కోట్లలో వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే అధికారులు మాత్రం గ్యాస్ వినియోగదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో.. అదనంగా డబ్బులు వసూలు వెంటనే స్థానికంగా ఉండే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. కాబట్టి గ్యాస్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని.. ఐదు కిలో మీటర్లలోపు దూరంలో గ్యాస్ డెలివరీ ఇస్తే ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు.

# తప్పుడు కేసులు రీఓపెన్..! అధికారులపైనా విచారణ-సజ్జల హెచ్చరికలు..!

అమరావతి : ఏపీలో వైసీపీ నేతల్ని టార్గెట్ చేసేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఇవాళ మండిపడ్డారు. టీడీపీ నేతలతో పాటు కూటమి ప్రభుత్వం చెప్పినట్లు తలూపుతున్న అధికారులకూ సజ్జల తీవ్ర హెచ్చరికలు చేశారు. తాము అధికారంలోకి రాగానే వైసీపీ నేతలపై నమోదు చేస్తున్న తప్పుడు కేసుల్ని కచ్చితంగా రీఓపెన్ చేస్తామని, అలాగే అధికారులపైనా విచారణలు చేపడతామని ఆయన హెచ్చరించారు.గుడివాడలో వైసీపీ సమావేశానికి వెళ్తున్న జడ్పీ ఛైర్మన్ ఉప్పాల హారికపై టీడీపీ నాయకులు దారి కాసి దౌర్జన్యం చేశారని, ఆమె కారును పోలీసులు తాళ్లతో కట్టి లాక్కెళ్లేందుకు ప్రయత్నించారని సజ్జల ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే గంటన్నర సేపు ఉప్పాల హారికపై గూండాలు దాడులు చేశారన్నారు. కాపాడాల్సిన పోలీసులే వారికి రక్షణ కల్పించారన్నారు. దాడి చేసి ఉప్పార హారిక భర్త రాముపై ఎదురు కేసు పెట్టారన్నారు. పోలీసులు ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని సజ్జల ప్రశ్నించారు.



పోలీసులు ఇవాళ తప్పించుకోవచ్చుని, కానీ అంతా చట్టం ముందు ఓ రోజు నిలబడాల్సి వస్తుందని సజ్జల హెచ్చరించారు. పోలీసులు ఎలాగైనా కేసులు పెడతామని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు మెకానికల్ గా రిమాండ్ లకు పంపొద్దంటూ అన్ని కోర్టులకు ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని సజ్జల గుర్తుచేసారు. తమ పార్టీ నేతలపై దాడులు చేస్తూ ఎదురుకేసులు పెడుతున్నారని సజ్జల విమర్శించారు.నెల్లూరులో ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని, కేతిరెడ్డి పెద్దారెడ్డిని హైకోర్టు చెప్పినా తాడిపత్రిలోకి రానివ్వడం లేదని, జగన్ బంగారుపాళ్యం, పొదిలి, ఇతర చోట్లకు పర్యటనకు వెళ్తే తప్పుడు కేసులు పెట్టారని, వీటిని తాము అధికారంలోకి రాగానే రీఓపెన్ చేస్తామని హెచ్చరించారు. అప్పుడు అధికారులపైనా విచారణలు తప్పవన్నారు. తమ ఓపికను చేతకాని తనంగా తీసుకోవద్దని సజ్జల వార్నింగ్ ఇచ్చారు.

# ఏపీలో మందుబాబులకు కిక్కిచ్చే వార్త

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. మందుబాబులకు కిక్ ఇచ్చే వార్తను ఇవ్వబోతోంది. సంపదను సృష్టించడంలో భాగంగా భారీగా



పర్మిట్ రూమ్ లను ఏర్పాటు చేయడానికి కసరత్తు చేపట్టింది.దీనిపై తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్ లను నెలకొల్పడానికి గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ అధ్యయన కమిటీని నియమించాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని లిక్కర్ షాపుల వద్ద మద్యాన్ని సేవించడానికి అధికారికంగా పర్మిట్ రూమ్ లకు అనుమతులను ఇవ్వడం వల్ల వచ్చే ఆదాయం, వాటి లైసెన్స్ ఫీజులపై ఈ కమిటీ అధ్యయనం చేసే అవకాశాలు ఉన్నాయి. అలాగన- పర్మిట్ రూమ్ లకు అనుమతులు ఇవ్వడం వల్ల సంభవించే పరిణామాలపైనా ఈ కమిటీ స్టడీ చేయవచ్చని తెలుస్తోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు టీడీపీ కూటమి.. రాష్ట్రంలో బ్రాండెడ్ మద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఫలితంగా 99 రూపాయలకే క్వార్టర్ బాటిల్ లభిస్తోంది. దీనివల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా 28 వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది.ఇదే తరహా ఆదాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరం అంటే 2025-26లోనూ ఆర్జించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అవసరమైన కసరత్తు చేపట్టింది. ఇందులో భాగంగా మద్యం దుకాణాల వద్దే పర్మిట్ రూమ్ లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంది. దీనిపై అధ్యయనం చేయనుంది.గతంలో సంవత్సరానికి 7.5 నుంచి అయిదు లక్షల రూపాయల వరకు లైసెన్స్ ఫీజు ఉండేలా పర్మిట్ రూమ్ ల ఏర్పాటు చేసింది ప్రభుత్వం. మున్సిపల్ కార్పొరేషన్లలో 7.5 లక్షల రూపాయలు, మిగిలిన చోట్ల అయిదు లక్షల రూపాయలుగా వాటి ఫీజును నిర్ధారించింది. ఇప్పుడు అదే పాలసీని పునరుద్ధరించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో 3,736 మద్యం షాపులు ఉన్నాయి. పర్మిట్ రూమ్ ల నిర్వహణకు అనుమతులు ఇస్తే లైసెన్సులు, ఫీజుల రూపంలో 200 కోట్ల రూపాయల వరకు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 99 రూపాయలకే బ్రాండెడ్ మద్యం వల్ల ఏర్పడుతున్న లోటు ఆదాయాన్ని ఇలా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు చెబుతున్నారు.

# ఇంటికి వెళ్లాక ఆటో డ్రైవర్‌కు వెనుక సీట్‌లో కనిపించిన బ్యాగ్.. ఓపెన్ చేసి చూడగా



న్యూఢిల్లీ : పదిరూపాయలు కనిపిస్తేనే పట్టుమని పాకెట్‌లో వేసుకునే రోజులు ఇవి.. కానీ ఇక్కడో ఆటో డ్రైవర్ మాత్రం ఆలా చేయలేదు. తన నిజాయితీతో ఓ ఆగిపోవాల్సిన పెళ్లిని సజావుగా జరిగేలా చేశాడు. వరుడు కుటుంబ సభ్యులు తన ఆటోలో మరిచిపోయిన 18 తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను తిరిగి వాళ్లకు అప్పగించి వారి ముఖంలో నిరునవ్వులు పూయించాడు. వివరాల్లోకి వెళితే.. కేరళ రాష్ట్రం కంజిరాంచిరకు చెందిన కరక్కట్ జేమ్స్ అనే ఇంట్లో ఈ సంఘటన జరిగింది. సోమవారం జేమ్స్ కుమారుడైన ఆల్బర్ట్ వివాహం జరగాల్సి ఉంది. అయితే వీరి బంధువులైన అనీష్, నయన అనే ఇద్దరు పెళ్లికి కావాల్సిన బంగారం తీసుకొని అలప్పుజలోని జేమ్స్ ఇంటికి వచ్చారు.అయితే కొల్లం నుంచి మొదట అలప్పుజ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న వీరు అక్కడి నుంచి జేమ్స్ ఇంటికి వెళ్లేందుకు ప్రసన్నకుమార్ అనే వ్యక్తి ఆటో ఎక్కారు. అదే ఆటోలో వారు ఇంటికి చేరుకున్నారు. ఆటో డ్రైవర్ వాళ్లను దిలేసి తిరిగి వెళ్లిపోయాడు. అయితే అనీష్, నయన ఇంట్లోకి వెళ్లిన కాసేపటికి తాము తీసుకొచ్చిన బంగారం బ్యాగ్‌ను వెతికారు. కనిపించకపోవడంతో ఆటోలో మర్చిపోయినట్టు గుర్తుతెచ్చుకున్నారు. దీంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ సహాయంతో ఆటోను కనిపెట్టే ప్రయత్నాలు మొదలు పెట్టారు.అయితే తన ప్రయాణం ముగించుకుని దాదాపు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న తన ఇంటికి ప్రసన్నకుమార్.. ఆటోను పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో ఆటో వెనక సీట్‌లో బ్యాగ్‌ను గుర్తించాడు. దాన్ని తీసి చూడగా అందులో బంగారం ఉండడాన్ని గమనించాడు. నష్టం వల్ల కలిగే బాధను గ్రహించిన ప్రసన్నకుమారు. క్షణం కూడా ఆలోచించకుండా వాళ్లను దించిన ఇంటికి చేరుకున్నాడు. పెళ్లి ఇంటికి చేరుకొని వాళ్లకు బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను అందించాడు. దీంతో ఒక్కసారిగా పెళ్లింటి వారంతా ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. ఆగిపోతుందన్న పెళ్లిన నిలబెట్టినందుకు వారంత ప్రసన్నకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పవన్‌కు మద్దతు ప్రకటించిన నారా లోకేష్..!

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. క్రమంగా కేంద్రం అజెండాను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోన్నట్టే కనిపిస్తోంది.ప్రత్యేకించి- హిందీ భాషకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. దీనికి కారణాలు లేకపోలేదు. ఇటీవలే హిందీ ప్రాధాన్యతను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వివరించిన విషయం తెలిసిందే. దీన్ని పెద్దమ్మగా అభివర్ణించారాయన.ఇప్పుడు తాజాగా- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దీన్ని జాతీయ భాషగా పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో హిందీని లింక్ భాషగా పరిగణిస్తోన్నారని అన్నారు.ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారా లోకేష్ మాట్లాడారు నారా లోకేష్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త భాషలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని పదే పదే గుర్తు



చేస్తోన్నారని అన్నారు. ఇది- హిందీ గురించి మాత్రమే కాదని, జపనీస్, జర్మన్, ఇతర భాషలను కూడా నేర్చుకోవచ్చని పేర్కొన్నారు.భారతీయులు లింక్ లాంగ్వేజ్‌గా హిందీని అనుసరిస్తోన్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. హిందీని నేర్చుకోవడంలో తనకు ఎలాంటి తప్పు కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. హిందీని నేర్చుకోవడం వల్ల ఇతర రాష్ట్రాల్లో సులభంగా మనుగడ సాగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఇంగ్లీష్ తో పాటు జాతీయ, ప్రాంతీయ భాషలకు నేర్చుకోవడం ద్వారా దేశ సంస్కృతిని సమష్టిగా సుసంపన్నం చేసుకోవవచ్చని, ఆ అవసరం కూడా ఉందని నారా లోకేష్ అన్నారు. హిందీని నేర్చుకోవడం తప్పు కాదని, ఈ విషయంలో వివాదం తలెత్తడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.ఇటీవలే పవన్ కల్యాణ్ ఇదే విషయంపై మాట్లాడారు. మనం ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృ భాష ఉందని, ఇంటి సరిహద్దులు దాటితే రాజ్య భాష హిందీ ఉందని అన్నారు. మన మాతృ భాష అమ్మ అయితే మన పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు. హిందీ వద్దు అనుకోవడం, దీన్ని వ్యతిరేకించడం అంటే భవిష్యత్ తరాల అభివృద్ధిని పరిమితం చేసినట్టు అవుతుందని చెప్పారు.మనం హిందీ నేర్చుకోవడం అంటే మనం ఉనికిని కోల్పోయినట్టు కాదని, ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోగలిగామని, అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం వచ్చే పరిస్థితి ఏ మాత్రం లేదని అన్నారు.

# రెండు రాష్ట్రాల అధికారులను బురిడీ కొట్టించారు..


## ఎట్టకేలకు ఏపీలో చిక్కారు.. ఇంతకు వీళ్లు ఏం చేశారో తెలిస్తే..



అమరావతి :రైళ్లను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా చిత్తూరు జిల్లాలో అడ్డంగా దొరికిపోయింది. సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించి దోపిడీకి పాల్పడుతున్న ముఠాను చిత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 26న చిత్తూరు వద్ద సిద్ధంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చామరాజనగర్ ఎక్స్ ప్రెస్ ట్రైన్‌ను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడేందుకు ప్రయత్నించిగా పోలీసులు వీరిని పట్టుకున్నారు. కాగా వీరు గత రెండు నెలల వ్యవధిలోనే 9రైళ్లలో దోపిడీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. మే 2న మామండూరు రైల్వే స్టేషన్ సమీపంలో సోలాపూర్ స్పెషల్ ట్రైన్‌ను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడిన వీరు.. ప్రయాణికుల నుంచి 35 గ్రాముల బంగారు కొట్టేశారు. అలాగే మే 12న పూతలపట్టు రైల్వే స్టేషన్ వద్ద ఆగి ఉన్న రైలు చివరి భోగిలో దొంగతనానికి ప్రయత్నించారు.. సమయానికి పోలీసులు రావడంతో అక్కడి నుంచి పరారయ్యారు. మళ్లీ మే 14న ముంగిలి పట్టు రైల్వే స్టేషన్ సమీపంలో సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి తిరుపతి- విల్లుపురం ట్రైన్‌లో దోపిడీకి పాల్పడి 24 గ్రాముల బంగారు దోచుకున్నారు. ఇక మే 21న కర్నూలు జిల్లా మంత్రాలయం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు దోపిడీకి ప్రయత్నించిన ముఠా విఫలం కాగా జూన్ 2న చంద్రగిరి సమీపంలోని ముంగిలిపట్టు వద్ద సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి చామరాజనగర్ ఎక్స్ ప్రెస్‌ను దొచుకున్నారు.జూన్ 5న మానవపాడు వద్ద సిగ్నల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నం చేసి సక్సెస్ కాలేకపోయిన ముఠా తిరిగి జూన్ 13న అలంపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోనూ సిగ్నల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇక జూన్ 24న మళ్లీ అనంతపురం జిల్లా తాడిపత్రి వద్ద సిగ్నలింగ్ బాక్స్ ట్యాంపరింగ్‌తో రైలు దోపిడీకి పాల్పడి 27 గ్రాముల బంగారు ఎత్తుకెళ్లారు. ఇక ఆఖరిగా చిత్తూరు సమీపంలోని సిద్ధంపల్లి రైల్వే స్టేషన్ వద్ద చామరాజనగర్ రైలునే టార్గెట్ చేసిన ముఠా దోపిడీకి పాల్పడింది. సిగ్నల్ ను ట్యాంపరింగ్ చేసి బోగిల్లోకి చొరబడి ప్రయాణికులను కత్తులతో బెదిరించి 84 గ్రాముల బంగారు ఎత్తుకెళ్లిన దొంగల ముఠా అక్కడి నుంచి పరారీ అయిపోయింది. రైళ్ళను వరుసగా టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడుతున్న మహారాష్ట్ర గ్యాంగ్ కదలికలపై నిఘా పెట్టిన రైల్వే పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా రెండు బృందాలను రంగంలోకి దింపి ఎట్టకేలము మహారాష్ట్ర ముఠాను పట్టుకున్నారు. . మహారాష్ట్రలోని పూణేకు చెందిన ఈ ముఠా గడిచిన రెండు నెలల్లో గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో 9 దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. రేణిగుంట, తాడిపత్రి, మంత్రాలయం, మానవపాడు, అలంపూర్, ముంగిలిపట్టు, పూతలపట్టు, సిద్దంపల్లి ప్రాంతాల్లో రైలు దోపిడీలకు పాల్పడిన ముఠా దాదాపు 242 గ్రాముల బంగారు దోచుకున్నట్లు తెలిపారు. ముఠాలో ఇప్పటి దాకా ఇద్దరినీ అరెస్ట్ చేసిన రైల్వే పోలీసులు మహారాష్ట్రలోని సోలాపూర్, పూణే ప్రాంతాల్లో మిగతా నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్ట్ అయిన నిందితులు సోలాపూర్‌కు చెందిన జలింధర్ మహిర్యా పవర్, కోహినూర్ నవనత్ పవర్‌గా పోలీసులు తేల్చారు. నిందితుల వద్ద నుండి రైల్వే సిగ్నల్ ట్యాంపరింగ్ కు ఉపయోగించిన కట్టర్ కత్తులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# ఆంధ్రా ప్యారిస్ అందాలు తిలకించేలా బోటు షికార్.. ఎప్పుడంటే?

అమరావతి :ఆంధ్రా ప్యారిస్ అంటే అందరికి ఠక్కున గుర్తొచ్చేది తెనాలే%ఆ%ప్యారిస్ లో లాగా ఇక్కడ కూడా మూడు పంట కాలువలు తెనాలి పట్టణం గుండా వెలుతుంటాయి. ఈ పంట కాలవల్లో పర్యాటక రంగ అభివృద్ధిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారించారు. అత్యంత్య పొడవైన కాలువల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోట్లు తిప్పాలన్న ఆలోచన ఎప్పడి నుండో ఉంది. అయితే అది కార్యారూపం దాల్చటం లేదు. ఈ క్రమంలోనే మంత్రి నాదెండ్ల పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా బోటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిజాంపట్నం కాలువలో బోట్లు నడిపేందుకు అనుకూలంగా ఉందని పర్యాటక శాఖాధికారులు, ఇరిగేషన్ శాఖాధికారులు నిర్ణయించారు.వైకుంఠపురం నుండి వివిస్సార్ కాలేజ్ వరకూ బోటింగ్ కు అనుకూలంగా ఉందని తేల్చారు. కాలువకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం కూడా పూర్తయింది. ఈ నేపథ్యంలోనే వైకుంఠపురం వెంకటేశ్వరాలయం నుండి కాలేజ్ వరకూ రెండు రకాల



బోట్లు నడిపించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం రోజు పర్యాటక శాఖాధికారులు బోట్లతో ట్రయల్ రన్ సైతం నిర్వహించారు. ఎక్కడ బోట్ల నిలిపి ఉంచాలి, ఏ ఏ ప్రాంతాల్లో ప్రయాణీకులు ఎక్కించుకోవాలని అన్న అంశాలతో పాటు కాలువ లోతు ఎంత, బోటు ప్రయాణంలో ఇతర సమస్యలు ఏమైనా ఉత్పన్నం అవుతున్నాయా అన్న అంశాలను ఈ ట్రయల్ రన్ లో పరిశీలించారు.ఇరిగేషన్, టూరిజం శాఖాధికారులు త్వరలోనే మంత్రి నాదెండ్లకు నివేదిక ఇవ్వనున్నారు. అనంతరం బోటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తారు. తెనాలిలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నాదెండ్ల చెప్పారు. కాలువల్లో బోటింగ్ తో పాటు మున్సిఫల్ భవనం వద్ద స్కైవాక్ బిడ్జ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు మిని ట్యాంక్ బండ్ కూడా సిద్దమవుతోంది.రెండు మూడు నెలల వ్యవధిలో బోట్లు తిప్పేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా సమయంలోనే ఈ కాలువలో తెప్పోత్సవం సైతం నిర్వహిస్తున్నారు. వచ్చే పండుగ తర్వాత ఎప్పుడైనా పర్యాటకుల కోసం నిజాంపట్నం కాలువలో బోటింగ్ అందుబాటులోకి రానుంది. ఇక ఆంధ్రా ప్యారిస్ అందాలు అలా అలా బోట్ లో తిరుగుతూ వీక్షించే రోజు తొందరలోనే ఉందని స్థానికులు ఆనందంతో చెబుతున్నారు.

# Bengaluru Auto Fares Hiked: New Rates Effective from August 1, Night Surcharge Increased



In a major update for city commuters, the Regional Transport Authority (RTA) of Bengaluru Urban district has officially revised autorickshaw fares, with the new rates taking effect from August 1, 2025. This change is expected to impact thousands of daily auto users across the city.As per the revised fare structure, the minimum fare for the first 2 kilometres has been increased from ?30 to ?36. Additionally, the per-kilometre charge beyond the initial 2 km will rise from ?15 to ?18, marking a notable price hike for short- and long-distance auto travel within Bengaluru city limits.Deputy Commissioner of Bengaluru Urban, G. Jagadeesha, confirmed the revision to The Hindu, stating that the hike reflects long-standing demands from auto drivers' unions. They have cited rising fuel prices, inflation, and increasing living costs as primary reasons for pushing this revision. The last auto fare hike in the city was implemented back in 2021.The new fare order, dated July 14, also brings changes to night-time fares, baggage charges, and waiting time fees. Commuters travelling between 10 p.m. and 5 a.m. will now pay a 50% night fare surcharge, a move aimed at compensating drivers for late-hour services.Under the updated rules, passengers can carry up to 20 kg of luggage for free. For every additional 20 kg or part thereof, a fee of ?10 will be levied, with the maximum baggage limit capped at 50 kg per ride. This is designed to streamline auto services and reduce misuse related to overloading.In terms of waiting time, the first five minutes will be free, after which passengers will be charged ?10 for every 15 minutes of waiting. These charges are part of an effort to standardize fare policies and encourage time-efficient travel in the city.The RTA has also mandated that all autorickshaws must visibly display the updated fare chart, ensuring complete transparency for commuters. Furthermore, all auto drivers are required to recalibrate and verify their fare meters by October 31, 2025, to comply with the new pricing guidelines. Failure to do so may result in penalties or restrictions on service.This revision is expected to bring much-needed financial relief to Bengaluru's large autorickshaw driver community, while simultaneously creating a more structured and accountable fare system for commuters.Passengers are encouraged to check for updated fare displays, request metered fares, and report any discrepancies to transport authorities. With proper enforcement, the new auto fare system aims to make urban mobility in Bengaluru more transparent, regulated, and fair to both riders and drivers.

# Saroja Devi No More: Kannada Cinema Legend Donates Eyes After Death, Fulfills Final Wish

Renowned Kannada actress B. Saroja Devi, fondly known as Abhinaya Saraswati, passed away today at her residence in Malleswaram, Bengaluru. She was 87. Even in death, the iconic actress continued to inspire generations by donating her eyes to Narayana Nethralaya, reinforcing her lifelong belief that “eyes are among the most vital human senses.”The medical team from Narayana Nethralaya arrived at her home to complete the donation process, fulfilling her final wish. This heartfelt gesture aligns with a noble tradition in the Kannada film industry—earlier upheld by Dr. Rajkumar and Puneeth Rajkumar, both of whom donated their eyes and helped restore vision to the visually impaired.

A Lasting Legacy of Light

Saroja Devi's choice to donate her eyes has already begun inspiring many. Her act is especially significant in a state where awareness about organ and eye donation continues to grow.


# India Slams Egg Attack On Rath Yatra In Toronto, Demands Action From Canada

India has formally expressed strong disapproval after a video surfaced online showing eggs being hurled at participants of a Rath Yatra procession in Toronto, Canada. Ministry of External Affairs spokesperson Randhir Jaiswal called the act "despicable," describing it as "regrettable" and "against the spirit of the festival."In an official statement, Jaiswal said, "We have seen reports regarding disruption created by mischievous elements during the Rath Yatra procession in Toronto. Such despicable acts are regrettable and are against the spirit of the festival, which seeks to promote unity, inclusivity, and social harmony."He added, "We have strongly taken up



the matter with Canadian authorities to hold the perpetrators of the act accountable. We hope the Canadian Government will take necessary action to protect the religious rights of people."The incident came to light after Instagram user Sangna Bajaj shared a video on Sunday, showing eggs being thrown at a Rath Yatra procession she was attending in Toronto. In the video, Bajaj is seen singing devotional songs as the procession moves through the streets.However, upon entering a less crowded area, broken eggs are seen scattered across the road.Labeling the incident as an example of racism in Canada, Bajaj shared her emotional response but emphasized the community's resilience. "We didn't stop. Because when Lord Jagannath is on the streets, no hate can shake us," she wrote in her caption.


# Delhi University's St Stephen's College and St Thomas School In Dwarka Receive Bomb Threats




A panic situation occurred on Tuesday morning after a school and a college in Delhi received bomb threats. According to Delhi Police sources, Delhi University's elite college St. Stephen's College, and St. Thomas School in Dwarka received bomb threats via email.Police reacted swiftly and reached school and college along with the bomb squad, dog squad, fire brigade, and special staff team. As a precautionary measure, both institutions were evacuated to ensure everyone's safety.The police conducted thorough searches at both sites but found nothing suspicious. "So far, the police have not found anything suspicious at either place. The threat was given through mail," stated the police. This incident caused temporary panic among students, staff, and parents.The Delhi Police confirmed that no suspicious items were discovered during their searches of these schools. This situation follows recent events where multiple private schools in Noida received similar threats.In those cases, investigations revealed that a Class 9 student had sent the bomb threats to avoid attending school. Despite these incidents causing alarm, authorities have managed to maintain calm by ensuring thorough checks and quick responses.

# Delhi Weather Report: Will It Rain Today? Check Temperature

Delhi Weather Today: Delhi-NCR has been experiencing consistent rainfall and overcast skies due to the ongoing monsoon. The India Meteorological Department (IMD) predicts that rain will persist, with thunderstorms expected in various parts of the city. This weather pattern is likely to continue, affecting daily activities and travel plans.Pockets of Delhi saw rain on Monday evening, which provided relief from humidity but also caused waterlogging and traffic jams in some areas. The Public Works Department (PWD) control room reported receiving approximately 10 complaints related to waterlogging issues.Amid these weather conditions, airlines have issued advisories for travellers. IndiGo, through a social media update, informed passengers about heavy rainfall impacting several areas of Delhi. They warned of potential water accumulation and traffic delays on routes leading to the airport.The maximum temperature is expected to be around 33 degrees Celsius, while the minimum may hover near 25 degrees Celsius. These temperatures are typical during this time of year, but the added rainfall can complicate travel plans for many residents



and visitors.IndiGo advised commuters to be cautious on wet and slippery roads. They assured passengers that their teams are monitoring the weather closely to maintain smooth operations. "Heavy rainfall is affecting large parts of #Delhi, and some roads towards the airport are experiencing water build-up and traffic delays. If you have a flight, please leave earlier than usual and check your flight status on our app or website," stated their post.The airline further emphasized safety: "Be careful on wet and slippery roads. Our teams are actively monitoring the situation to keep operations going smoothly. Your comfort and safety remain our top priority. Thank you for your understanding."

# SpiceJet Delhi-Mumbai Flight Disrupted For 3 Hours After 2 Passengers Try To Enter Cockpit



In a serious security breach, two passengers were offloaded from a SpiceJet flight at Delhi's Indira Gandhi International Airport on Monday after they allegedly tried to force their way into the cockpit. The incident occurred while the Mumbai-bound flight was taxiing for takeoff, prompting the aircraft to return to the bay.According to the airline, the passengers ignored repeated instructions from the cabin crew, fellow passengers, and even the captain to remain seated. "In the interest of the safety of all passengers and crew, the captain decided to return the aircraft to the bay," a SpiceJet spokesperson said. The two individuals were subsequently handed over to the Central Industrial Security Force (CISF) for further action.The airline reaffirmed its strict stance on onboard misconduct. "SpiceJet remains committed to ensuring the safety and security of all passengers and crew. Any unruly behaviour that jeopardises aviation safety will be dealt with firmly," the spokesperson stated.Aviation authorities are likely to review the matter further, as incidents involving cockpit interference are treated with utmost seriousness under civil aviation regulations.

# CPI Leader Shot Dead In Hyderabad





In a shocking incident on Tuesday morning, Communist Party of India (CPI) city leader K Chandu Rathod was gunned down while on his routine morning walk at Shalivahana Nagar Park in Malakpet. The brutal attack occurred around 7:30 am and has sent shockwaves across political and public circles.According to the South East Zone DCP S Chaitanya Kumar, a group of three to four unidentified assailants arrived in a white Swift car. They ambushed Rathod by throwing chilli powder into his eyes, disorienting him. As he attempted to flee, the attackers opened fire, killing him on the spot. They fled the scene immediately in the same vehicle.Malakpet police have registered a murder case under Section 103(1) of the Bharatiya Nyaya Sanhita (BNS) and relevant sections of the Arms Act. Preliminary findings suggest a personal dispute may have led to the crime. Family members informed the police that Rathod had ongoing tensions with a CPI (ML) leader from Devarpula.His body was shifted to Osmania General Hospital for a post-mortem examination. A search operation is underway to track down the culprits using CCTV footage and other leads. Responding to the incident, CPI National Leader K Narayana said, "He was facing threats from some people. Earlier, he was implicated in a murder case. This appears to be a fallout of personal enmity rather than a politically motivated attack. We are still gathering all the facts."Rathod's killing marks a significant moment of unrest within Hyderabad's political circles, raising concerns about personal vendettas and safety of political workers.

# After Pawan Kalyan, Nara Lokesh Joins Hindi Bandwagon!




Over the last few weeks, there have been several debates and discussions about the imposition of the Hindi language on the South Indian subcontinent. Several regional parties have already vehemently opposed the Hindu language.However, it is Andhra Pradesh, deputy chief minister Pawan Kalyan, who is fighting alone battle in this context as he is pushing for the Hindi narrative in South Indian states. Now he has considerable support in the form of Andhra Pradesh IT minister Nara Lokesh.When Lokesh was taking part in a national Media interview, he was asked to express his views on the Hindi language, and he confidently said Hindi is the national language of India. When the interviewer tried to correct him by saying Hindi is not the national language, Lokesh insisted on this and said it is indeed the national language.The minister pointed out that there is absolutely nothing wrong in learning Hindi as a language as it would open up new avenues. He pointed out that learning other languages is only going to help everyone, and it would be good to have a domesticated link language like Hindi along with English. Lokesh further pointed out that it is good to learn international languages like Japanese and German, as well as this would help refine the careers.It appears that Lokesh is joining deputy chief minister Pawan Kalyan on this journey of enhancement of Hindi language in South Indian states.

# How Many Pellikani Prasads In India?




India has a large country with a massive volume of bachelorhood population. In this context, let us have a look at the numerical report on the number of men who have not yet gotten married and the statistical observation regarding the same.According to the National Sample Survey conducted by the National Statistical Office (NSO) in 2019, there has been a noticeable rise in the number of unmarried people in India, especially among the youth.The survey reveals that the percentage of unmarried individuals in the 15–29 age group increased significantly over the years. Among men, it rose from 20.8% to 26.1%, and among women, it increased from 13.5% to 19.9%.The trend reflects a growing delay in marriage, largely due to changing social and economic conditions. Many young people are prioritizing education, career goals, and financial stability before settling down. There is also a rise in the average age of first marriage across the country.Though this trend is slightly less prominent in Andhra Pradesh compared to some other states, the overall pattern remains consistent. Experts believe that modernization, better access to education, and increased awareness about personal freedom and choice are contributing to this shift. Andhra Pradesh has 43% unmarried men while Telangana has around 47%. It is interesting, not that one Telugu state of Andhra Pradesh is significantly less affected by this phenomena than the other Telugu state of Telangana.In summary, India is witnessing a steady increase in the number of unmarried individuals, with youth now choosing to marry later than in previous generations.

# Who Is The Highest Paid CEO in The World?



The tech industry is undergoing a significant revolution with the onset of the artificial intelligence market. In this context, several top leaderships have started to take drastic decisions with regard to workforces.On that note, let us have a look at the kind of remunerations that are being paid for the top CEOs from across the globe.Jim Anderson, the CEO of Coherent Corp., is the highest-paid CEO in the U.S. with a total compensation of $101 million in 2024. Coherent is a tech company based in Pennsylvania that makes network and laser system equipment. Following him is Brian Niccol of Starbucks, earning $95.8 million, and Larry Culp Jr. of General Electric with $87.3 million. Microsoft CEO Satya Nadella is in fourth place with $79.1 million, while Apple's Tim Cook stands fifth at $74.6 million.Other top earners include David Gitlin of Carrier ($65.5M), Nikesh Arora of Palo Alto Networks ($58M), Shantanu Narayen of Adobe ($52.3M), Rajiv Ramaswami of Nutanix ($51.1M), and George Kurtz of CrowdStrike ($46.9M). Matthew Murphy from Marvel Technology made $45.1 million, and Disney CEO Robert Iger earned $40.6 million. Salesforce's Marc Benioff made $39.6 million, and Uber CEO Dara Khosrowshahi received $39.4 million. Bryan Hanson from Solventum followed closely with $39.3 million.The list also includes Charles Robbins of Cisco ($38.2M), Stephen Squeri of American Express ($37.1M), Sasan Goodarzi of Intuit ($36.5M), William Lansing of FICO ($35.3M), and Sumit Singh of Chewy ($35.1M). These numbers reflect their total compensation, including salary, stock, and bonuses.







# ప్చ్.. ఒక్కడు ఆడినా గెలిచేది!



అబ్బా.. రిషభ్ పంత్ 20 పరుగులు చేసినా బాగుండేది.. రివ్యూలో కేఎల్ రాహుల్ నాటౌట్‌గా తేలాల్సింది. వాషింగ్టన్ సుందర్‌కు బ్యాటింగ్ ప్రమోషన్ ఇవ్వాల్సింది కాదు.. ఇచ్చినా అతను డకౌట్ కాకుంటే బాగుండేది. నితీష్ కుమార్ రెడ్డి మరో 20 పరుగులు చేయాల్సింది. బుమ్రా అనవసరంగా టెంప్ట్ అయ్యాడు. జడేజాను అనుసరిస్తూ డిఫెన్స్ చేస్తే సరిపోయేది. చివర్లో జడేజానే ఎక్కువ స్ట్రైక్ తీసుకోవాల్సింది. సిరాజ్ మరో 20 బంతులాడినా బాగుండేది. యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, శుభ్‌మన్ గిల్.. ముగ్గురు కలిసి మరో 30 పరుగులు చేసినా ఫలితం మరోలా ఉండేది. ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్ పరాజయం అనంతరం సగటు క్రికెట్ అభిమాని మనసులో మెదిలిన విషయాలు ఇవి. ఒక్కడు ఆడినా.. జడేజాకు అండగా నిలిచినా టీమిండియా విజయం సాధించేది. కానీ టాపార్డర్, మిడిలార్డర్ పోటాపోటీగా పెవిలియన్‌కు క్యూ కట్టడంతో సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియాకు ఓటమి తప్పలేదు.దాంతో ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో ఆధిక్యంలో వెళ్లేందుకు వచ్చిన అద్భుత అవకాశాన్ని టీమిండియా చేజేతులా చేజార్చుకుంది. తీవ్ర ఉత్కంఠ రేపిన మూడో టెస్ట్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లతో కలిసి రవీంద్ర జడేజా(61 నాటౌట్) ఒంటరిగా పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. అభిమానుల మనసులను గెలుచుకుంది. తొలిసారి భారత్ ఓడినా గర్వంగా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. శభాష్ జడేజా అంటూ కొనియాడుతున్నారు. అయితే 193 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యం మాత్రం ఆందోళనకు గురి చేస్తోంది.ఫ్లాట్ వికెట్స్‌పై సెంచరీల మోత మోగించిన భారత బ్యాటింగ్ దళం.. కాస్త స్వింగ్, సీమ్, బౌన్స్ అయిన వికెట్‌పై మాత్రం చేతులెత్తేసింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడుతూ.. క్రీజులో ఒక్క టాప్ బ్యాటర్ నిలవలేకపోయాడు. మ్యాచ్ అనంతరం శుభ్‌మన్ గిల్ కూడా ఇదే విషయాన్ని చెప్పాడు. బ్యాటింగ్ వైఫల్యం కారణంగానే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయామని చెప్పాడు. ఒక్క 50 ప్లస్ భాగస్వామ్యం నమోదైనా గెలిచేవాళ్లమని తెలిపాడు. తదుపరి మ్యాచ్‌ల్లోనైనా భారత బ్యాటర్లు మెరుగ్గా రాణించాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# వారి వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: శుభ్‌మన్ గిల్

టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యం కారణంగానే గెలిచే మ్యాచ్‌లో ఓడామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఒక్క 50 పరుగుల భాగస్వామ్యం నమోదైనా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా సోమవారం ముగిసిన మూడో టెస్ట్‌లో ఆఖరి వరకు పోరాడిన టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టీమిండియా విజయం కోసం రవీంద్ర జడేజా(181 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 61 నాటౌట్) చేసిన ఒంటరి పోరాటం వృథా అయ్యింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. ఓడినా తమ పోరాటం పట్ల గర్వంగా ఉందని చెప్పాడు.'ఈ మ్యాచ్‌లో ఓడినా చాలా గర్వంగా ఉంది. ఐదు రోజుల పాటు ఆఖరి సెషన్ వరకు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి వరకు పోరాడం. మా ప్రదర్శన పట్ల గర్వపడుతున్నా. ఈ లక్ష్యాన్ని సునాయసంగా చేధిస్తామని అనుకున్నా. మాకు బ్యాటింగ్ డెప్త్ ఉండటంతో ఈ మ్యాచ్‌లో గెలుస్తామనే నమ్మకం కలిగింది. కానీ ఇంగ్లండ్ మాపై ఎదురుదాడికి దిగింది. మా టాపార్డర్‌లో రెండు 50 ప్లస్ భాగస్వామ్యాలు వచ్చినా విజయానికి సరిపోతుందని భావించా. కానీ మా టాపార్డర్ బ్యాటర్లు అలా చేయలేకపోయారు.మా లొయార్డర్ మా కంటే మెరుగైన ప్రదర్శన చేసింది. బ్యాటర్లు క్రీజులో ఉన్నంత సేపు గెలుపుపై ఆశ ఉంటుంది. ఎందుకంటే లక్ష్యం పెద్దది కాదు. 50-60 పరుగుల భాగస్వామ్యం నమోదైతే మ్యాచ్‌పై పట్టు సాధించవచ్చనే విషయం మాకు తెలుసు. జడేజా చాలా అనుభవం కలిగిన ఆటగాడు. అతనికి ఎలాంటి మెసేజ్ ఇవ్వలేదు. టెయిలెండర్స్ సాయంతో వీలైనంత ఎక్కువ సేపు అతను బ్యాటింగ్ చేయాలనుకున్నాను. తొలి ఇన్నింగ్స్‌లో 80-100 పరుగుల ఆధిక్యం సాధిస్తే జట్టుకు కలిసొస్తుందని భావించాం. ఎందుకంటే ఈ వికెట్‌పై ఆఖరి రోజు 150-200 పరుగుల లక్ష్యాన్ని చేధించడం అంత సులువైన పని కాదని మాకు తెలుసు. అందుకే 80 పరుగుల ఆధిక్యం అందుకోవాలనుకున్నాం. కానీ అలా జరగలేదు.నాలుగో రోజు ఆట చివర్లో మేం కాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేయాల్సింది. ముఖ్యంగా ఆఖరి రెండు వికెట్లు మాకు నష్టం చేశాయి. ఈ రోజు ఉదయం కూడా ఇంగ్లండ్ సరైన ప్రణాళికతో బౌలింగ్ చేసింది. మేం ఒక 50 పరుగుల భాగస్వామ్యాన్ని ఆశించాం. మా టాపార్డర్‌లో ఒక 50 ప్లస్ పార్ట్‌నర్‌షిప్ వచ్చి ఉంటే ఫలితం మరోలా ఉండేది. కొన్నిసార్లు స్కోర్ కార్డ్‌తో ఎంత బాగా ఆడారనే విషయం ప్రతిబింబించదు. ఈ మ్యాచ్‌లో మేం గెలవకపోయినా మంచి క్రికెట్ ఆడాం. ఈ సిరీస్ మరింత ఉత్సాహంగా ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా తదుపరి మ్యాచ్ ఆడే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# ధనుష్ ఇడ్లీ కొట్టు కోసం పోటీ ఎక్కువైందా..?



మామూలుగానే తమిళ హీరోల సినిమాలకు తెలుగులో మంచి డిమాండ్ ఉంటుంది. తెలుగు హీరోలకు తమిళ్ మార్కెట్ తక్కువ ఉంటుంది. కానీ అక్కడ హీరోలు మాత్రం ఇక్కడ మంచి స్కోప్ సాధించారు. ఐతే మిగతా హీరోల లెక్క ఒకలా ఉంటే కోలీవుడ్ స్టార్ ధనుష్ లెక్క మరోలా ఉంటుంది. ఎందుకంటే ఆయన మొన్నటిదాకా కేవలం తమిళ డబ్బింగ్ సినిమాలతోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సార్ ముందు వరకు పరిస్థితి ఇది.కానీ సార్ ఈమధ్యనే వచ్చిన కుబేర ఇలా తెలుగు, తమిళ్ బైలింగ్వెల్ తో ధనుష్ సూపర్ హిట్లు కొడుతున్నాడు. ధనుష్ సినిమా ఇదివరకు కన్నా తెలుగులో మార్కెట్ పెరిగింది. సార్, కుబేర రెండు సినిమాలు తెలుగులో సూపర్ కలెక్షన్స్ రాబట్టాయి. అందుకే ధనుష్ చేస్తున్న ఇడ్లీ కొడై తెలుగులో ఇడ్లీ కొట్టు సినిమాకు మంచి డిమాండ్ ఏర్పడింది.ధనుష్ ఓ పక్క సినిమాల్లో నటిస్తూనే తనకు నచ్చిన కథలను డైరెక్ట్ చేస్తుంటాడు. రాయన్ గా వచ్చి మెప్పించిన అతను ప్రస్తుతం ఇడ్లీ కడై సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాను ఈ ఇయర్ అక్టోబర్ 1న రిలీజ్ లాక్ చేశారు. ఈ మూవీ తెలుగు రైట్స్ కోసం తెలుగు డిస్ట్రిబ్యూటర్స్ మధ్య ఆసక్తికరమైన పోటీ ఏర్పడుతుందట.ధనుష్ సినిమా కొనేందుకు మేమంటే మేము అనేస్తున్నారట. సితార బ్యానర్ తో ధనుష్ టచ్ లో ఉన్నాడు. సార్ సినిమా చేసిన సంస్థ అది. మరోపక్క రీసెంట్ హిట్ కుబేర సినిమా చేశారు సునీల్ నారంగ్. సో ఇడ్లీ కడై హక్కులు ఈ ఇద్దరిలో ఎవరికో ఒకరికి ఇచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. తప్పకుండా ఇడ్లీ కొట్టు సినిమా తెలుగులో కూడా మంచి బిజినెస్ చేసే ఛాన్స్ ఉంది.తెలుగులో ఎలాగు ధనుష్ సినిమాలు మంచి సక్సెస్ లు సాధిస్తున్నాయి. సో ఆ లెక్కన ధనుష్ డైరెక్ట్ చేస్తున్న సినిమా కాబట్టి కచ్చితంగా వర్క్ అవుట్ అవుతుంది. ఆ ఉద్దేశంతోనే ఇడ్లీ కొట్టు సినిమాను భారీ రేటుకే కొనేస్తున్నారట. మరి ధనుష్ ఇడ్లీ కొట్టు తెలుగు రిలీజ్ ఎవరి చేతుల్లోకి వస్తుంది అన్నది త్వరలో తెలుస్తుంది. ధనుష్ ఇడ్లీ కడై సినిమాను డాన్ పిచర్స్, వండర్ బార్ ఫిలంస్ తో పాటుగా రెడ్ జైంట్ మూవీస్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణంలో ధనుష్ కూడా భాగం అవుతున్నారు.

# కీర్తి మళ్లీ పికప్ అయ్యిందిగా..?



మహానటి కీర్తి సురేష్ తెలుగులో మళ్లీ బిజీ అవుతుంది. నాని దసరా లో వెన్నెల పాత్రలో మెప్పించిన కీర్తి సురేష్ ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టినా నెక్స్ట్ వచ్చిన మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ సినిమాతో ఫ్లాప్ ఫేస్ చేసుకుంది. చిరు సినిమాలో సిస్టర్ రోల్ చేయడం అది కాత ఫ్లాప్ అవ్వడంతో కీర్తి సురేష్ కి ఇక తెలుగులో ఛాన్స్ లు కష్టమని అనుకున్నారు. కట్ చేస్తే అమ్మడు మళ్లీ ఇక్కడ తన ఫాం కొనసాగించే అవకాశాలు అందుకుంటుంది.ఆల్రెడీ విజయ్ దేవరకొండతో రౌడీ జనార్ధన్ సినిమా చేస్తున్న కీర్తి సురేష్ బలగం వేణు చేస్తున్న ఎల్లమ్మ సినిమాలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలు అమ్మడిని తెలుగులో మళ్లీ బిజీ అయ్యేలా చేశాయి. కీర్తి సురేష్ తిరిగి ఫాం లోకి రావడం ఆమె ఫ్యాన్స్ ని కూడా మెప్పిస్తుంది. అసలైతే పెళ్లి తర్వాత ఏ హీరోయిన్ అయినా కెరీర్ లో కొంత స్పీడ్ తగ్గుతుంది. కానీ అదేంటో కీర్తికి ఆఫ్టర్ మ్యారేజ్ కూడా అసలేమాత్రం జోరు తగ్గట్లేదు.విజయ్, కీర్తి సురేష్ మహానటి సినిమాలో నటించారు. కానీ ఆ సినిమాలో ఇద్దరి మధ్య సీన్స్ లేవు. కానీ రౌడీ జనార్ధన్ సినిమాలో వీళ్లిద్దరు కలిసి జత కడుతున్నారు. విజయ్ తో సినిమా అంటే హీరోయిన్స్ తో లిప్ లాక్స్ లాంటివి ఉంటాయి. అసలే రౌడీ జనార్ధన్ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో వస్తుందని తెలుస్తుంది. మరి ఈ సినిమాలో కీర్తితో విజయ్ రొమాన్స్ ఎలా ఉండబోతుందో చూడాలి.ఇక నితిన్ తో ఎల్లమ్మ సినిమాలో కూడా కీర్తి సురేష్ మెయిన్ రోల్ చేస్తుంది. నాని ఎల్లమ్మ ఒప్పుకోకపోవడానికి రీజన్ లో కథ హీరోయిన్ ఓరియెంటెడ్ గా ఉండటం వల్లే అని టాక్. సో ఎల్లమ్మ సినిమా కీర్తి సురేష్ కి మంచి మైలేజ్ ఇచ్చేలా ఉంది. ఈ రెండు సినిమాలు సక్సెస్ పడితే ఇక కీర్తి టాలీవుడ్ లో మళ్లీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. పవన్, మహేష్ లాంటి హీరోలతో చేసినా కూడా తెలుగులో ఎందుకో కీర్తి అనుకున్నంత స్థాయికి వెళ్లలేదు. ఐతే రాబోతున్న సినిమాలు మాత్రం కీర్తి సురేష్ రేంజ్ పెంచేస్తాయని అంటున్నారు. మరి అదెలా జరుగుతుందో చూడాలి.

# కార్తికేయ గ్యాప్ ఎక్కువైంది..?


ఇయర్ లో రెండు మూడు సినిమాలు తీసే హీరోలు కొందరైతే.. 1, 2 ఇయర్స్ ఆగినా సరే ప్రేక్షకులకు ఒక మంచి సినిమా అందించాలని వెయిట్ చేసే హీరోలు కొందరు. ఐతే ఇండస్ట్రీకి ఇలాంటి ఇద్దరు హీరోలు అవసరమే. సక్సెస్ రేటు పెంచాలంటే రెండో పద్ధతి ఫాలో అవ్వాలి. ఐతే మొదటి కేటగిరిని ఫాలో అయినా ఎంచుకున్న కథ కథనాల మీద పూర్తి అవగాహనతో సెట్స్ మీదకు వెళ్లాలి. సో ఈ రెండు రకాల హీరోలకు సక్సెస్ అవసరమే కాబట్టి ఇద్దరు కష్టపడాలి.ఐతే ఆరెక్స్ 100 కార్తికేయ రెండో కేటగిరీకి చెందిన హీరోగా కనిపిస్తున్నాడు. ముందు అతను కూడా వచ్చిన ప్రతి కథ ఓకే చెబుతూ సినిమాలు చేశాడు. కానీ వరుస ఫ్లాపులతో కెరీర్ రిస్క్ లో పడుతుందని గుర్తించిన అతను మెల్లగా మంచి కథ ఎంచుకుని సినిమాలు చేస్తున్నాడు. ఆల్రెడీ కార్తికేయ బెదురులంక 2012, భజే వాయు వేగం సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు



కార్తికేయ.2023 లో బెదురులంక, 2024 లో భయే వాయు వేగం రెండు సినిమాలు తీసి రెండు సక్సెస్ అందుకున్నాడు. ఐతే కార్తికేయ నెక్స్ట్ సినిమా ఏంటంటే మాత్రం ఎవరు రెస్పాండ్ అవ్వట్లేదు. హీరో దగ్గర నుంచి కూడా తన నెక్స్ట్ సినిమా అప్డేట్స్ ఏమి రావట్లేదు. భయే వాయు వేగం సినిమాను కూడా కార్తికేయ అంతా పూర్తై టీజర్ తో సర్ ప్రైజ్ చేశారు. బహుశా కార్తికేయ నెక్స్ట్ సినిమాకు కూడా అదే ప్లానింగ్ లో ఉండొచ్చు.ఏది ఏమైనా కార్తికేయ నెక్స్ట్ సినిమాకు మరీ లేట్ చేయకుండా ఉంటే బెటర్. ఎందుకంటే ఒకరు గ్యాప్ ఇస్తే చాలు మరొక హీరో వచ్చి ఆ గ్యాప్ ఫిల్ చేస్తున్నాడు. అందుకే మరీ గ్యాప్ అయినా కూడా కెరీర్ రిస్క్ లో పడే అవకాశం ఉంటుంది. మరి కార్తికేయ ఈ విషయంలో ఎలా థింక్ చేస్తున్నాడు అన్నది చూడాలి.కంటెంట్ ఉన్న సినిమాలనే ప్రేక్షకులు ఆదరిస్తారు. కొన్నిసార్లు మాత్రమే లాజిక్, మ్యాజిక్ లాంటివి వర్క్ అవుట్ అవుతాయి. ఈ విషయాన్ని కెరీర్ లో త్వరగానే గుర్తించాడు కార్తికేయ. సో నెక్స్ట్ సినిమా కూడా ఒక పకడ్బందీ స్క్రిప్ట్ తోనే వచ్చే ఆలోచన ఉండొచ్చు. అందుకే తన సినిమా పట్ల ఎలాంటి అప్డేట్స్ లేకుండా సైలెంట్ గా ఉన్నాడు.

# మెగా ఫ్యాన్స్ నే నమ్ముకున్న హీరోయిన్..!

చెన్నై చిన్నది ప్రియాంక అరుల్ మోహన్ కెరీర్ కన్ ఫ్యూజన్ లో పడింది. నాని గ్యాంగ్ లీడర్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన ప్రియాంక తమిళ్ లో శివ కార్తికేయన్ తో డాక్టర్, డాన్ లు సినిమాలు చేసి సక్సెస్ అందుకుంది. ఆ తర్వాత సూర్య తో కూడా ఛాన్స్ అందుకుంది అమ్మడు. ఐతే ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో అమ్మడి గ్రాఫ్ పడిపోయింది. ఐతే మళ్లీ తెలుగులో నానితో సరిపోదా శనివారం తో సక్సెస్ వచ్చింది.ఆ సక్సెస్ వచ్చినా కూడా ప్రియాంక మోహన్ కెరీర్ స్పీడ్ అందుకోలేదు. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో ఉన్న ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఓజీ. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సుజిత్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఇది. ఓజీ గ్లింప్స్ తోనే సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ పెంచాడు సుజిత్. ఐతే ఈ సినిమాతో ప్రియాంక ఫేట్ కూడా మారుతుందని నమ్ముతుంది.తమిళ్ లో హిట్లు పడినా ఎందుకో అమ్మడికి కమర్షియల్ హీరోయిన్ గా పేరు రాలేదు. అందుకే పవర్ స్టార్ తో ఓజీ సినిమాతో పవర్ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తుంది అమ్మడు. ఈ మూవీతో సక్సెస్ రావాలంటే మెగా పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆమెను ఎంకరేజ్ చేయాలి. తప్పకుండా సినిమాతో ప్రియాంక సక్సెస్ అందుకునే ఛాన్సులే ఎక్కువ ఉన్నాయి.పవర్ స్టార్ తో సుజిత్ తీస్తున్న స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ ఓజీ. సినిమాకు థమన్ అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ లాక్ చేశారు. ఓజీ సినిమా హిట్ పడితే మాత్రం ప్రియాంకాకు తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు వస్తాయి. ఓజీలో ప్రియాంక ఎలాంటి పాత్రలో నటిస్తుంది. పవన్ తో డ్యుయెట్స్ ఉంటాయా లాంటి విషయాలు తెలియాల్సి ఉంది.పవన్ కళ్యాణ్ సినిమాలో నటించింది కాబట్టి టాలీవుడ్ లో ప్రియాంకాకు స్టార్ క్రేజ్ వచ్చినట్టే లెక్క. ఐతే ఓజీ సూపర్ హిట్ పడితే మాత్రం అమ్మడికి లెక్కకు మించి ఛాన్స్ లు వస్తాయి. మరి ఈ హీరోయిన్ ని సుజిత్ ఎలా చూపించనున్నాడు అన్నది చూడాలి. ప్రియాంకా మాత్రం మెగా ఫ్యాన్స్ పైనే భారమంతా వేసి ఉంది. సినిమాకు తను పెట్టాల్సిన ఎఫర్ట్ పెట్టేసిన అమ్మడు ఇక రిజల్ట్ ఎలా ఉంటుందో అని సూపర్ ఎగ్జైటెడ్ గా ఉంది. అది తెలియాలంటే ఈ ఇయర్ దసరా వరకు వెయిట్ చేయాల్సిందే.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM